# ఆశ — నిరాశ

శ్రీ నంది భగవాన్‌దాసు

ఆనాడాదివారం. సాయంత్రం చర్చి మొదటి గంట మ్రోగింది. ఆ కంచు గంట గ్రామమంతా ప్రతిధ్వనించింది. పిల్ల—పెద్ద, ఆడ—మొగ యావన్మంది తయారవుచున్నారు. బైబిలు చేత్తో పట్టుకొని ఒకేసారి వచ్చే పాదుర్లను—ఉపాధ్యాయులను—పంతులమ్మలను—బడిపిల్లలను—దొరసానులను చూస్తూంటే అదొక వింతసోయగా నిస్తుంది ఆ దృశ్యము. రెండవ గంట అయిపోయింది. పద్ధతి ప్రకారం ప్రార్థనలు—పాటలు—బోధనలు అవుతున్నాయి. చర్చికూడా ముగిసింది.

ఆ దినంతో దశరా శెలవులు సరి. మరునాడు స్కూలు తెరుస్తారు. భద్రాచలం (Bhadrachalam) మావూరికి పదిహేన మైళ్ళదూరంలోనుండి హైస్కూలునుకూడా సంపాదించింది. మాఊరిలో శివతరగతివరకూ చదివి మిగతా విద్య ఆదూర గ్రామంలో ముగించవలసిందే. మావూరికి—భద్రాచలనకు ప్రతీరోజూ సాయంత్రంకారు తిరుగుతునే యుంటుంది.

అంతకుముందే ఎక్కి దబాయించి కూర్చున్నాం కారులో స్థలం దొరుకుతుందో లేదో యని నేనున్నూ మా జానిబాబున్నూ. చర్చి ప్రక్కనే ఆగింది కారు. చర్చి ముగిసింది తడవుగా శెలవులకు వచ్చిన విద్యార్థులు, నీవా—నేనా, అన్నట్టుగా పరుగెత్తుకొస్తున్నారు కారువైపు. కారు కండక్టర్ గోలచేస్తున్నాడు లబో మని అయ్యో! వింటే గదా! ఏలాగైతే నేమి కారు నిండిపోయింది, ఇరవై ఎనమండుగురితో. ఇంకొక్కడయినా ఒంటి పిర్రతో కూర్చుందామా యన్న లాభంలేదు. కారు బయలుదేరింది. మనవాళ్ళు ఒక్కటే గొడవ ఇరుగ్గానుందని. అందులోనే సిగరెట్ల పొగ ధూమశకటల్లాగు మేఘాల్లో కలిసి పోతుంది. వీళ్ళ డబ్బాలకు—కబుర్లకు—గోలకు డ్రైవరుకు కోపమొచ్చి, కారుని ఆపివేస్తానన్నాడు. నేనొక లీడరులాగు వాళ్లను మందలించాను సోదర భావంతో. దారిలో ఒక సాహుకారు కారును ఆపమన్నాడు ఆగింది. "ఆఫీసు పనిమీద వెళ్తున్నాను. కాస్త చోటివ్వండ''న్నాడు, జానిబాబు "ఏమండీ! కండ్లద్దాలు పెట్టుకుంటే కారు, కాళీగావున్నట్లు కనిపిస్తుందా" అన్నాడు. మనవాళ్లు ఉప్పెనలాగు నవ్వారు. అంతే గాదు సాహుకారు దుంప తెంపేస్తున్నారు పాపము—నిలువనా నీరయిపోయాడు నిర్భాగ్య సాహుకారు. కారు సాగిపోయింది.

ఏజన్సీ రోడ్డు కాబట్టి కొద్దిగా నెమ్మదిగానే పోతుంది కారు హారన్ కొట్టుకుంటూ. సగం దూరం ఉంది యింకా గమ్యస్థానం. దూరంలో పొలాల గట్టు మీదనుండీ ఏదో స్త్రీమూర్తి గబగబా పరుగెత్తుకుంటూ వస్తున్నట్లు కనుపించింది. కారు వెళ్తుంది. ఆమెవస్తుంది, మేము గోల చేస్తున్నాం. సిగరెట్ల పొగ ఆకాశంలో విహరిస్తుంది. వంద గజాల దూరం ఉండగానే చేయి ఎత్తింది కారు ఆగింది! మా గుండ్‌దెబ్బ ఒకటి తప్పిపోయింది, ఆమె సమీపించింది. ముందుగా కండక్టర్ షర్టు కాలర్ ఎత్తుకుంటూ దిగాడు. "ఏమండీ! ఒక్క మనిషికి స్థలముందా?" అని అడిగింది. అప్పుడు ఎలక్ట్రిక్కు కరంటు పేసయింది మన కండక్టరుకు—మనవాళ్ళకుకూడాను, లేకపోతే మావాళ్ళకు కోపమొస్తుంది.

అబ్బా! ఆకంఠంలో ఎంతసరళత్వం ఉంది. ఎంత తీపి ఉంది పాపం ఎంత దూరంనుంచి పరుగెత్తుకుంటూ వస్తుందో,—చిరుచెమటలు పోస్తున్నాయి. ఆ పసిడి రంగుముఖం అంతా నిండిపోయింది చెమట బింవులతో. సూర్యకిరణాలు ప్రతిబింభిస్తున్నాయి. ముంగురులన్నీ చెదిరిపోయి సముద్ర కెరటాలాగు తాండవిస్తున్నాయి. ఇంకా చెదిరిపోయిన పైటను సదురుకోనే లేదు. అర్థ ఫాలభాగం పర్వత శిఖరంలాగుంది కుసుమ కోమలమైన ఆలేత హస్తాలు పనిచేస్తూనేయున్నాయి. ఆ విశాల నేత్రాలు హృదయాన్ని Puzzle చేస్తున్నాయి. ఆమె లేత జవ్వని.

మన విద్యార్థులు ఎవరి సందడిలో వారేయున్నారు షర్టు కాలర్సు ఎత్తేవాళ్లు—వ్రేళ్లతో చెదిరిపోయిన క్రాపింగులను సరిపెట్టుకునేవాళ్లు—చేతిరుమాళ్లతో ముఖాలు తుడుచుకొనేవాళ్లు—దుమ్ము పడినందున చొక్కాలు దులుపుకునేవాళ్ళు — కండ్లజోళ్లను సవరించుకొనేవాళ్లు—మొత్తంమీద ఎవరి Make-up లో వాళ్లేయున్నారు.

"కా[illegible]మట్టుకు కా[illegible]లేదు. అందులో వున్నవాళ్లను అడగండి ఏమంటారో" అన్నాడు కండక్టర్ నూతనోత్సాహంతో. ఆ మాటలతో మనవాళ్ల సంగతి ఏమని చెప్పాలి. అప్పటివరకు స్థలం లేకపోయినప్ప

కికిన్నీ, ఆ సుందర విగ్రహం కనిపించేసరికి ఎక్కడ బడితే అక్కడే కాళీస్థలం, ఎవరిప్రక్కన కూర్చుంటే వాళ్లు ధన్య జీవులుగదా యని ఎక్కడివాళ్లు అక్కడే స్థలం కాళీ చేస్తున్నారు. మనవాళ్లు ఒకళ్లకు మించిన వాళ్లొకళ్ళు. ఎవరి డ్యూటీలో వాళ్లేయున్నారు. ఏలాగయితేనేం వీలుచేసుకొని వయ్యారంగా ఎక్కి కూర్చుంది మన జానియా ప్రక్కనే. కండక్టర్— "Right" అన్నాడు "కొంచెంసేపు ఆగండి" అని తన కిన్నెర మృదుమధుర కంఠంతో అన్నది మన జవ్వని.

దూరంనుండి ఒక ముసలమ్మ కర్రను ఊతగా చేసుకొని, సొక్కుచూ సోలుచూ క్రిందా మీదా పడుతుంటూ వస్తుంది. ఈ అమ్మాయి బంధువురాలేమో సాగనంపడానికి వస్తుందేమో యనుకున్నాం మేమంతా కారును సమీపించింది ఆ యెనభైయేండ్ల అమ్మమ్మ. రావడమే తడవుగా. వెనకా ముందు చూడకుండా మమ్ముల నందరునూ త్రోసుకుంటూ ఆ అమ్మాయివద్దకు చేరింది. ఈమె లేచింది ఆమె కూర్చుంది ఈ అమ్మాయి కారు దిగి పోయింది.

"Right" అని కేక వేసింది. కారు సాగి పోయింది. ఇంక మా అవస్థ ఏమని చెప్పమంటారు. ముచ్చెమటలు క్రమ్మాయి ఒక్కొక్కడికి బుర్రలు వేడెక్కిపోయాయి. ఒక్క దెబ్బతో ముసలమ్మ తలకాయ బ్రద్దలుకొట్టుదామనిపించింది పాడుముసలమ్మ

బొడ్డులోనుంచి ఒక Second-Hand చుట్టపీక తీసి నోట్లో పెట్టుకొని—"అగ్గిపెట్టె ఉందా బాబూ" మా జానియా నడిగింది.

కర్మ...చెప్పుకుంటే సిగ్గు. ఎంత ఆశపడ్డామో అంత నిరాశయింది.

"కథాంజలి" విడిప్రతులు అమ్మకమునకు విజయనగరంలో "నవయుగ ప్రచురణాలయం" వారిని ఏజంటుగా నియమించినాము.

మేనేజరు.

*SALE!* *SALE!* *SALE!*

**Reduced Sale Price Rs. 3-12-0**



జెంట్సు లివర్ రిస్టువాచ్ నెం. 44

పూర్వపు ధర రు ౮. ఇప్పటి ధర రు ౩-12-0. స్విజర్‌లాండ్ దేశములో లివర్ సామానులతో చేయబడినది. ఒక్క నిమిషమైనను తేడాలేక కాలం సరిగా చూపును. ఇండియా అంతటను అనేకవేలు యీమాదిరి గడియారములు అమ్మియుంటిమి. కాని యింత తక్కువ ధరలకు అమ్మియుండలేదు. చేతియందు ధరించిన బంగారపు ఆభరణమువలె యుండును. రోల్డుగోల్డు కేస్ నెం. 44, రు ౩-12-0. ౩ సం॥ గ్యారంటీ.

వెస్టరన్ స్విస్‌వాచ్ కంపెనీ, పోస్టుబాక్సు 68, మద్రాసు.

**WESTERN SWISS WATCH CO.,**
**Direct Importers. Post Box No. 68, Madras.**

